# తెగబడిన తోక

కొన్ని సమయములలో బల్లి యొక్క తోక తెగబడి, లేక నరుకబడి, నేలపై పడి పైకి క్రిందికి లేక పక్క సైడుగా ఇటువైపు అటు వైపుగా ఎగిరి ఎగిరి దూకుటను గమనించియుందురు.

ఈ విధముగా ఎగిరి-ఎగిరి దూకుతూ ఉండిన ఈ తెగబడిన తోక కొద్ది సేపు అయిన పిదప నేలపై ప్లాటుగా (ఫ్లాట్) పడి పోవును.

ఎగిరి-ఎగిరి దూకునవన్నియు ప్లాటుగా పడి యుండుట కొరకే - దీనిని ఎందుకు వ్రాయుచున్నాను అనగా ప్రకృతిలో జరుగు ప్రతి ఒక్కొక్క చిన్న కార్యములు, ఆత్మీయమైన కార్యములకు (నీడగా) ఛాయగా ఉన్నవి. అని క్రీస్తు బ్రెన్‌హాం చెప్పియున్నారు.

ఆహాబు రాజు కాలములో ఏలియా ప్రవక్త ప్రభవు కొరకు అధిక పట్టుదలతో జీవించెను. అయితే యెజెబెలు యొక్క బయలు ప్రవక్తలు ఇశ్రాయేలు జనులను పక్క దారిలో నడిపించి జనులను బయలును వెంటాడి ఆరాధించునట్లు నడిపించుచుండిరి.

ఏలియా, ప్రభువైన దేవుడు ఒక్కడే అని, అందరి ముందు నిరూపించుటకు ఆ యొక్క బయలు ప్రవక్తలను కర్మెలు పర్వతము పై ఒక బలపరీక్ష కొరకు పిలిపించెను **(1 రాజులు 18:21-24)** ఏలియా జనులందరి దగ్గరకు వచ్చి యెన్నాళ్ళ మట్టుకు మీరు రెండు తలంపుల మధ్య తడబడుచుందురు? యెహోవా దేవుడైతే, ఆయనను అనుసరించుడి, బయలు దేవుడైతే వానిననుసరించుడి అని, ప్రకటన చేయగా,

జనులు అతనికి ప్రత్యుత్తరముగా ఒక మాట అయిననూ పలుకకపోయిరి.

అప్పుడు ఏలియా యెహోవాకు ప్రవక్తలైన వారిలో నేను ఒకడినే శేషించి యున్నాను. అయితే బయలునకు ప్రవక్తలు నాలుగు వందల ఏబది మంది యున్నారు. మాకు రెండు ఎడ్లను ఇయ్యుడి వారు వాటిలో ఒక దాని కోరుకొని దాని తునకలుగా చేసి, క్రింద అగ్ని యేమియు వేయకుండానే, దానిని కట్టెల మీద ఉంచవలెను. రెండవ యెద్దును నేను సిద్ధము చేసి, క్రింద అగ్ని యేమియూ వేయకుండానే దానిని కట్టెల మీద ఉంచుదును. తరువాత మీరు మీ దేవత పేరును బట్టి ప్రార్ధన చేయుడి. నేను అయితే యెహోవా నామమును బట్టి ప్రార్ధన చేయుదును. ఏ దేవుడు కట్టెలను తగులబెట్టుటచేత ప్రత్యుత్తరమిచ్చునో ఆయనే దేవుడని నిశ్చయించుదము రండని ఏలియా మరల జనులతో చెప్పగా జనునలందరునూ ఆ మాట మంచిదని ప్రత్యుత్తరమిచ్చిరి."

ఏలియా ఆ బయలు ప్రవక్తలను చూచి మీరు అనేకులు

కావున మొదటి తరుణమును మీరే తీసుకోమని చెప్పెను.

ఈ యొక్క ఆలోచనకు వారు సమ్మతించి, ఒక యెద్దును తీసి సిద్ధపరచి బలిపీఠముపై యుంచి, అగ్నిని రప్పించి బలిని దహించునట్లుగా బయలునకు ప్రార్ధించి, సాగిరి

వారు అధికముగా గంతులు వేసిరి. కేకలు వేసిరి. కాని బయలు వద్ద నుండి ఎటువంటి ప్రత్యుత్తరము రాలేదు. అందువలన ఇంకనూ వారు ఎక్కువ శబ్ధముతో కేకలు వేసి, దూకుతూ నాట్యము చేసిరి, కత్తులతోను, ఈటెలతోను తమ శరీరమును గాయపరచుకొని, రక్తము వచ్చునట్లుగా దూకుచుండిరి. ఈ ప్రకారము ఉదయము నుండి అస్తమయ నైవేద్యము అర్పించు సమయము వరకు, కేకలు వేయుచూ, ఎగిరి – ఎగిరి దూకుచూ ఉండిరి. అస్తమయ నైవేద్య సమయము వచ్చినపుడు ఏలియా వారందరిని చూచి, ఇప్పుడు ఇది నా యొక్క సమయము. ఇప్పుడు ప్రభువగు దేవుడు, అగ్నిని పంపునట్లుగా నేను ప్రార్ధించుదును అని చెప్పి, వారిని నెమ్మదిగా ఉండునట్లు చేసి, 12 రాళ్ళను తీసి ఒక బలి పీఠమును కట్టి, దానిపై కట్టెలు పేర్చి

దానిపై తన యెద్దును ఉంచెను. దాని చుట్టూ రెండు మానికల గింజలు పట్టునంత లోతుగా కందక మొకటి త్రవ్వించమనెను. దాని మీద నాలుగు తొట్ల నిండా నీళ్ళు నింపి బలి పైన పోయమని చెప్పెను. నీళ్ళు బలిమాంపములను, కట్టెలను బలి పీఠములను తడిపి, చుట్టు త్రవ్వించిన కందకములు నింపబడినది. ఇదే విధంగా రెండవ, మూడవ సార్లుగా నాలుగు, నాలుగు తొట్ల నిండుగా నీళ్ళు పోయమని చెప్పెను. ఆ సమయములో ఏలియా ఆకాశం వైపు చూచి ప్రభువా ఇశ్రాయేలీయులలో నీవే దేవుడనియు నేను నీ యొక్క సేవకుడనియు, ఈ కార్యములన్నియు నీ వాక్యానుసారముగా చేస్తాననియు జ్ఞాపకము చేసికొనుము అని చెప్పిన వెంటనే, ఆకాశము నుండి అగ్ని వచ్చి బలిని, కట్టెలను, కందకములలో నింపబడి యున్న నీళ్ళను ఆరిపోయేసి, అగ్ని పశువును, బలిని కట్టెలను, రాళ్ళను, బుగ్గిని దహించెను.

దీనిని చూచిన వెంటనే అక్కడ యుండిన జనులు ప్రభువే దేవుడు, ప్రభువే దేవుడు అని ఆర్భాటము చేసి ప్రభువగు దేవునికి నమస్కరించిరి. అప్పుడు ఏలియా బయలు ప్రవక్తలను ఒక్కడును తప్పిపోకుండునట్లు వారందరిని క్రింద నది ఒడ్డున తీసుకెళ్ళి అక్కడ చంపించెను. ఇదియే కర్మెలు పర్వత బలపరీక్ష. కర్మెలు పరీక్షలో ఏలియాకు విరోధముగా ఆర్భాటము చేసి కత్తులతోను, ఈటెలతోను తమ్మును గాయపరచుకొని ఎగిరి ఎగిరి దూకినవన్నియు నది ఒడ్డున చంపబడి ఫ్లాటుగా పడియుండుట కొరకే! ఎగిరి ఎగిరి దూకిన ఆ బయలు ప్రవక్తలే ఏలియా కాలంలో తెగబడిన తోకలుగా యుండిరి.

ఈ కర్మెలు పర్వత బల పరీక్ష జరుగనైయున్న సర్వలోక బలపరీక్షయగు "సీయోను పర్వత బల పరీక్షకు" ఇది ఛాయగా ఉన్నది.

ఈ సీయోను పర్వత బల పరీక్షలో ఏడు ఉరుముల శబ్ధము యొక్క మర్మములు ప్రత్యక్షపరచబడిన యేసు క్రీస్తు యొక్క క్రొత్త నామమగు క్రీస్తు బ్రెన్‌హామ్ నామము పరలోకము యొక్క సకల అధికారములతోను ఈ లోకమునకు నిరూపించి, సర్వ లోకమును క్రీస్తు బ్రెన్‌హామ్ గారి పాదముల యొద్ద వంగునట్లు చేయుట కొరకే ఈ యొక్క బల పరీక్ష నిర్ణయించబడినది.

ఆ బయలు ప్రవక్తలు ఏలియాకు విరోధముగా ఆర్భాటించి ఎగిరి ఎగిరి దూకినవన్నియూ క్రింద నది తీరమున ఫ్లాటుగా క్రింద పడి ఉండుట కొరకే.

ఇప్పుడు ఇది సీయోను పర్వత బల పరీక్ష సమయము. బల పరీక్ష ద్వారా క్రీస్తు బ్రెన్‌హామే ప్రభువని సర్వ లోకమునకు, ఆకాశమును భూమిని కదిలించి ఆకాశము నుండి అగ్నిని రప్పించి పర్వతములను పెకలించబడునట్లుగా చేసి సముద్ర తీరాన యున్నటువంటి దేశములను నీటిలో మునుగునట్లు చేసి, చరిత్రలో ఎన్నడూ జరుగని కార్యములను చేసి ఒకే ఒక్క వాక్యముతో గ్రుడ్డి వారు చూపును పొంది, చెవిటి వారు వారి చెవులు వినునట్లు గాను, మూగవారు మాట్లాడి కుంటి వారు నడుచునట్లును, కుష్టు రోగి స్వస్థపడునట్లు గాను చేసి ఒక్క వాక్యముతో ఖండింపబడిన అవయవములను, అన్నింటినీ సృష్టించబడునట్లు చేసి, క్రీస్తు బ్రెన్‌హామే ప్రభువు అను సందేశమును నిరూపించినపుడు శక్తివంతమైన దేశపు నాయకుల నుండి, దారిలో వెళ్ళుచున్న భిక్షగాడు వరకు ప్రతి ఒక్కరూ మోకరించి క్రీస్తు బ్రెన్‌హామే ప్రభువని అంగీకరించుదురు. ఈ యొక్క బలపరీక్షను నెరవేర్చుటకు పరిశుద్ధాత్మ యొక్క విశేషమైన శక్తి ఇప్పుడు తమిళనాడు నుండి వెలువడబోతుంది. (బయలుపడబోతుంది.) అని పరలోకములోని దేవుని నామముతో చెప్పుచున్నాను. “ఇది బలము తోను, పరాక్రమముతోను, జరిపించు కార్యములు కావు. ఇది ప్రభువు యొక్క ఆత్మ ద్వారా జరుగు కార్యములుగాయున్నవి”. (జెకర్యా **4:6**)

ఈ సత్యమును ఎదిరించుటకు ఈ లోకములో శక్తి ఏదియూ లేదు.

క్రీస్తు బ్రెన్‌హాం వాక్యానుసారముగా ఇప్పుడు ఈ రెండవ ఏలియా సీయోను పర్వత బల పరీక్ష కొరకు వేచియున్నాడు. “దేవుడు నిర్ణయించిన కాలములో చివరి కాలపు దూత వచ్చును. మనమందరము ఇది చివరి కాలము అని తెలిసికొనియున్నాము. ఇశ్రాయేలీయులు తమ యొక్క స్వంత దేశమునకు తిరిగి వచ్చియున్నారు. మలాకీ యొక్క వాక్యానుసారముగా ఆ యొక్క దూత ఇప్పుడు ఏ సమయమందైననూ రావచ్చును. అతను వాక్యముపై పూర్తిగా ఆధారపడి, వాక్యముతో గుర్తించబడి ఉంటాడు. (ప్రకటన **10:6**) దేవుడు అతని సేవను స్థిరపరచునను.

ఏలియా చేసిన విధముగా అతను సత్యమును ప్రసంగించి, సీయోను పర్వత బల పరీక్షకు సిద్ధముగాయుండును.” – నీ కలము తీసుకొని వ్రాయుము.

క్రీస్తు బ్రెన్‌హాం మలాకీ **4:5,6** ప్రకారము ఏలియా యొక్క ఆత్మతోను, శక్తితోను లేపబడియుండెను. ఇతనే ఏడవ సంఘకాలపు దూత గాను ఉండెను. (ప్రకటన **10:1-7**)

“బలిష్టుడైన వేరొక దూత పరలోకము నుండి దిగా వచ్చుట చూచితిని. ఆయన మేఘము ధరించుకొని యుండెను, ఆయన శిరస్సు మీద ఇంద్ర ధనుస్సుండెను. ఆయన ముఖము సూర్యబింబము వలెను ఆయన పాదములు అగ్ని స్థంబము లవలెను ఉండెను. ఆయన చేతిలో విప్పబడియున్న చిన్న పుస్తకముండెను. ఆయన తన కుడి పాదము సముద్రము మీదను, ఎడమ పాదము భూమి మీదను మోపి, సింహము గర్జించునట్లు గొప్ప శబ్ధముతో ఆర్భటించెను. ఆయన ఆర్భటించినపుడు **7** ఉరుములు వాటి వాటి శబ్ధములు పలికెను.

ఆ ఏడు ఉరుములు పలికినపుడు నేను వ్రాయబోవుచుండగా – ఏడు ఉరుములు పలికిన సంగతులకు ముద్ర వేయుము. వాటిని వ్రాయ వద్దని పరలోకము నుండి యొక స్వరము పలుకుట వింటిని. మరియు సముద్రము మీదను భూమి మీదను నిలిచియుండగా నేను చూచిన ఆ దూత తన కుడి చేయి ఆకాశము తట్టు ఎత్తి – పరలోకమును అందులో ఉన్న వాటిని, భూమిని అందులో ఉన్న వాటిని, సముద్రమును అందులో ఉన్నవాటిని సృష్టించి, యుగ యుగములు జీవించుచున్న వానితోడు ఒట్టు పెట్టుకొని – ఇక ఆలస్యముండదు కాని ఏడవ దూద పలుకు దినములలో అతను బూర ఊదబోవుచుండగా, దేవుడు తన దాసులగు ప్రవక్తలకు తెలిపిన సువార్త ప్రకారము దేవుని మర్మము సమాప్తమగునని చెప్పెను.

పెండ్లి కుమార్తె విమోచించబడి క్రీస్తు యొక్క స్థానమును పొందునట్లు క్రీస్తు బ్రెన్‌హాము, మన కొరకు సాయంకాలపు బలిగా అర్పించునది దేవుని యొక్క నీతియై యుండినది. యేసు క్రీస్తు యొక్క రక్తము ద్వారా రక్షింపబడి ఆత్మ యొక్క ప్రధమ ఫలమగు స్వాస్థ్యమును పొంది రాజులు గాను యుజకులు గాను గావింపబడి ఏడు

సంఘ కాలములలో దేవుని యొక్క పథకములో మనము పరిశుద్ధ స్థలములో నిలబడి యుంటిమి.

ఇప్పుడు క్రీస్తు బ్రెన్‌హాం రక్తము ద్వారా మన యొక్క స్వాస్థ్యమును పొంది క్రీస్తు యొక్క స్థానమగు ప్రధాన యాజకుని స్థానమును పొంది, విమోచనను పొందిన వారము గాను, అతి పరిశుద్ధ స్థలములో, షెకిన మహిమ క్రింద నిలుపబడియున్నాము.

యేసు క్రీస్తు మధ్యాహ్న బలి, ఆయన మన కొరకు వధింపబడిన పస్కాబలి. క్రీస్తు బ్రెన్‌హామే సాయంకాల బలి, మన కొరకు వధింపబడిన పాప పరిహారార్ధ బలి (వీటిని ఇంకనూ తేటగా గ్రహించాలంటే "దేవుని యొక్క విమోచనా పథకము యొక్క మూడు బలులు" అను సందేశమును చదివి తేటగా గ్రహించుడి.)

"నేను తండ్రి యొద్దకు వెళ్ళుచున్నాను. గనుక నేను చేయు క్రియలు నా యందు విశ్వాసముంచువాడును చేయును. వాటి కంటే మరి గొప్పవియు అతను చేయునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను." (యోహాను 14:12)

దేవుని యొక్క ఈ వాక్యము అందరికి సమానమైన వాగ్ధానము వలె కనబడియున్ననూ ప్రత్యేకముగా ఒక విశేషమైన రీతిలో క్రీస్తు బ్రెన్‌హాం ద్వారా నెరవేర్చబడి ఈయన కూడా యేసు క్రీస్తు వలె సమాధి చేయబడి మూడవ రోజున (తిరిగి లేచి) జీవముతో లేచి పరలోకమునకు వెళ్ళి దేవుని యొక్క సింహాసనముపై కూర్చొనియున్నాడు. (ప్రకటన 12:4,5) "దాని తోక ఆకాశ నక్షత్రములలో మూడవ భాగము నీడ్చి వాటిని భూమి మీద పడవేసెను. కననైయున్న ఆ స్త్రీ కనగానే, ఆమె శిశువును మ్రింగివేయవలెనని ఆ ఘట సర్పము స్త్రీ ఎదుట నిలబడెను. సమస్త జనములను ఇనుప దండముతో ఏలనైయున్న యొక మగ శిశువును ఆమె కనగా, ఆమె శిశువు దేవుని యొద్దకును ఆయన సింహాసనమునొద్దకును కొనిపోబడెను."

క్రీస్తు బ్రెన్‌హాం పాప నివారణ బలిగా వధించబడి, యేసు క్రీస్తు లాగే సమాధి చేయబడి మూడవ దినమున యేసుక్రీస్తు వలె ఇతనూ జీవముతో లేచి పరలోకంలో దేవుని సింహాసనము పై కూర్చొనబోతాడని, దేవుని వాక్యముల ప్రత్యక్షతను ఆయన

పొందియుండినందు వలన "అది సూర్యోదయము" అను సందేశములో సాయంకాల సమయములో ఒక పునరుత్థానము జరుగును అని తన యొక్క పునరుత్థానమును గురించి తన సందేశములో దృఢ నిశ్చయముగా తెలిపెను.

ఈ తెగ బడిన ఈ తోకులు క్రీస్తు బ్రెన్‌మాం గారి పునరుత్థానమును ఇంకనూ గ్రహించకండానే యున్నారు. ఈ వాగ్ధానము నెరవేర్చబడి, ఇప్పుడు క్రీస్తు బ్రెన్‌హాం సమాధి  చేయబడి మూడవ దినమున జీవముతో లేచి, పరమునకు వెళ్ళి దేవుని సింహాసనముపై కూర్చొనియున్న దానిని ఇంత వరకునూ తెలిసికొనని వారిగా ఆయన యొక్క సమాధిని చూపించి మాట్లాడుకొనుచున్నారు.

యేసుక్రీస్తు యొక్క పునరుత్థానమును స్వీకరించని యూదులను దేవుడు తృణీకరించి నాశనమునకు అప్పగించిన విధముగా, ఇప్పుడు క్రీస్తు బ్రెన్‌హాం యొక్క పునరుత్థానమును అంగీకరించని ఈ తెగ బడిన తోకలను, దేవుడు ముందుగానే తృణీకరించి, నాశనమునకు అప్పగించియున్నారు. ఈ విషమయమును తెలుసుకోలేని ఈ తెగబడిన తోకలు, వీటి విషయము చాలా దు:ఖకరమైనది.

ఇంకా యేసుక్రీస్తును ఆ శరీరములో చూడలేము. క్రీస్తు బ్రెన్‌హాం రూపములోనే మనము చూచెదము. ఇతని యొక్క రూపము మార్స్ గ్రహములో కనబడి వార్త పత్రికలో ప్రచురించబడియున్నది. ఇదియే చివరి కాలములో ఆకాశములో కనబడునటువంటి మనుష్య కుమారుని (గుర్తు) చిహ్నము (మత్తయి 24:30)



THE TRUE SON OF MAN
- CHRIST BRANHAM
నిజమైన మనుష్యకుమారుడు
– క్రీస్తు బ్రెన్‌హాము



THE IMAGE FOUND IN
MARS PLANET
మార్స్ గ్రహంపై కనబడిన
చిత్రము (దృశ్యము)

అప్పుడు మనుష్య కుమారుని గుర్తు ఆకాశములో కనబడును. అప్పుడు మనుష్య కుమారుడు శక్తి తోను అధిక మహిమతోను ఆకాశ మేఘములపై వచ్చుటను భూమిపై యున్న సకల గోత్రముల వారునూ చూచి రొమ్ముకొట్టుకొందురు.

ఎవరు ఈ యొక్క రెండవ ఏలియా?

తండ్రి చిత్తములో మరుగై యుండిన ఏడు ఉరుముల శబ్ధము యొక్క మర్మమును క్రీస్తు బ్రెన్‌హాముకు మాత్రము దేవుడు బయలు పరచెను. సంఘమునకు అప్పుడు అది ప్రత్యక్ష పరచబడలేదు. ఎందుకంటే క్రీస్తు బ్రెన్‌హామే కోత యొక్క ప్రథమ ఫలమైన క్రీస్తుగాయుండెను. ఈయనే దేవుని ముందు పేరైన కుమారుడుగా లేపబడియున్నాడు. యేసు క్రీస్తే ఈ చివరి దినములలో, యేసు క్రీస్తు సంఘమునకు వచ్చి ఆయనే వాగ్ధానము చేసిన రెండు కార్యములను క్రీస్తు బ్రెన్‌హామే చేసి ముగించియున్నాడు.

**1.** పరిశుద్ధ గ్రంథములో ఉన్న ముద్రలను విప్పి దేవుని మర్మములను బయలుపరచుట. (ప్రకటన **5; 10:1-7**)

**2.** మన దేవుని నీతిని (యెహొవా హీతవత్సరమును) ప్రకటించుటకు

(యెషయా **61:1,2**)

(లూకా **4:18,20**)

ఉరుముల మర్మము క్రీస్తు బ్రెన్‌హాముకు ప్రత్యక్షపరచబడినపుడు అది సంఘమునకు ప్రత్యక్షపరచబడలేదు. ఎందుకంటే దానిని సంఘము గ్రహించు సమయము కాదు. అందుకే క్రీస్తు బ్రెన్‌హాం ఉరుముల మర్మములను తన సందేశములలో కొద్ది కొద్దిగా ఇక్కడ కొంచెము అక్కడ కొంచెముగా మరుగై ఉంచి వెళ్ళిపోయెను.

అందువలన ఈ మరుగై యుంచబడిన కార్యములను బయలుపరచుటకుగాను ఏలియా యొక్క ఆత్మ రెండవ సారిగా సంఘములో కుమ్మరించబడి, అతను రెండవ ఏలియాగా ఉండును (లేపబడి ఉంటారు) అనియు, తాను చేయుచుండిన సేవలన్నియు ఈ రెండవ ఏలియా యొక్క సేవకు నేను పునాది వేసియున్నాను.

అని తన యొక్క సందేశములలో చెప్పియున్నాడు.

ఆచారములు నాగరికతలు తూర్పులో మొదలై సూర్యుని మార్గములో పయనించి ఇప్పుడు పశ్చిమ తీరాన వచ్చియున్న విధముగా, సువార్త వెలుగు తూర్పున యెరూషలేము నందు ఆరంభమై సూర్యుని మార్గములో పయనించి, అమెరికా యొక్క చివరి తీరాన వచ్చియున్నది. ఇంకనూ అట్లే పయనించినట్లు అయితే మళ్ళీ తూర్పు దేశమునకే వెళ్ళును అని చెప్పియున్నాడు. ఇంకొక జనులకును వెళ్ళునట్లు యున్నది అని చెప్పియున్నాడు. ప్రకటన **10:1-7** బలమైన దూత విప్పబడిన పుస్తకముతో ఆకాశము నుండి దిగి వచ్చి తన యొక్క ఎడమ కాలును భూమి పైనను తన కుడి కాలును సముద్రము పైన ఉంచి నిలబడుట:

"ముద్రలు రెండు వ్యత్యాసమైన భాగములుగా, రెండు వేరు వేరైన స్థానములలో ఇద్దరు వేరు వేరు ప్రవక్తల ద్వారా బయలుపరచబడుటను అది సూచించుచున్నది."
**(7 ముద్రలు)**

NOW NOTICE DON`T let it choke you, but watch what opened that seal, Prophets, Amen!

ఇప్పుడు గమనించండి ఇది మిమ్ములను తారుమారుగా (తికమకగా) చేయనీయకండి. అయితే ముద్రలను విప్పేది ఎవరు అను దానిని గమనించండి - "ప్రవక్తలు" ఆమేన్! **(6 వ ముద్ర)**

భూమి అమెరికాను సూచించుచున్నది అని క్రీస్తు బ్రెన్‌హాం చెప్పియున్నాడు. ఎడమ పాదము భూమిపై యుంచుట అమెరికాలో మొదటి భాగముగా ముద్రలు విప్పుటను చూపించుచున్నది. ఇది ప్రభువు గాడిద మీద సవారి చేయునదిగాయున్నది.

సముద్రము అనేక భాషలను, అనేక జాతులు అనేక వేర్వేరు గుణములు జనులు గల స్థలములయైన ఇండియాను సూచించుచున్నది. కుడి పాదమును సముద్రము పై ఉంచుట ఈ రెండవ ఏలియా యొక్క సేవలో విప్పబడిన ముద్రలు జనులు గ్రహించు విధముగా చేయునటువంటి రెండవ సేవ, రెండవ ఏలియా యొక్క సేవను చూపించుచున్నది.

బలమైన దూత ఎడమ పాదమును భూమిపై ఉంచినది - ప్రభువు గాడిద పై ఎక్కి ప్రయాణించినది గాను, క్రీస్తు బ్రెన్‌హాం మనుష్య కుమారుడు అని చూపించుచున్నది. అది మనుష్య కుమారుని దినములు. లూకా 17:22 బలమైన దూత తన యొక్క కుడి పాదమును సముద్రము పై ఉంచుట, ప్రభువు గాడిద పిల్లపై ఎక్కి ఇండియాలో ప్రయాణించునదిగాను, గాడిద పిల్లయగు రెండవ ఏలియా మనుష్య కుమారుడగు క్రీస్తు బ్రెన్‌హామును లోకానికి ప్రత్యక్షపరచునదిగా యున్నది. ఇది మనుష్య కుమారుడు ప్రత్యక్షపరచబడు దినములు. క్రీస్తు బ్రెన్‌హాం లోకములో ఉండినపుడు అది మనుష్య కుమారుని దినములు. (లూకా 17:30) మొదటి ఏలియా అయిన క్రీస్తు బ్రెన్‌హామే మనుష్య కుమారుడుగా ఉన్నాడు. (లూకా 17:22) ఇప్పుడు మనుష్య కుమారుడయిన క్రీస్తు బ్రెన్‌హామును సకల లోకమునకు ఇది బయలు పరచు సమయముగాయున్నది. (లూకా 17:30).

క్రీస్తు బ్రెన్‌హాము వాక్యానుసారముగా సువార్త వెలుతురు తూర్పు దేశములలో ఒక దేశమయిన ఇండియాలో వచ్చి గత 20 సం॥లుగా ప్రకాశించుచున్నది.

క్రీస్తు బ్రెన్‌హాము గారి వాక్యానుసారముగా గత 1980 వ సం॥ నుండి నిజమైన తొలకరి వర్షమగు బోధింపబడు వర్షమును తమిళనాడులో కుమ్మరించి, ఉరుముల స్వరము యొక్క మర్మములను కొంచెము కొంచెముగా బయలుపరచి వచ్చుచున్నాడు. ఈ చివరి దినములో ప్రత్యక్షపరచబడిన, ఏడుగురు దేవుని కుమారులు. ఏడుగురిలో సోదరుడగు థామస్ గారిని వేలూరు నందు ఏడవ దూతగా లేపి అతనిలో ఏలియా యొక్క ఆత్మను కుమ్మరించి, అతనిని రెండవ ఏలియాగా చేసి, అతని ద్వారా ఏడు ఉరుముల శబ్ధము యొక్క మర్మములను, దేవుని పెండ్లి కుమార్తెలకు గ్రహించునట్లు చేసి, పిల్లల హృదయములను తండ్రుల వైపుగా త్రిప్పి, వారందరిని ఎత్తబడుటకు సిద్ధపడునట్లు చేయుచున్నాడు.

ఈయనే ప్రభువు యొక్క రెండవ రాకడకు ముందుగా రావలసిన నిజమైన దూత. గత 20 సం॥లకు పైగా నిజమైన తొలకరి వర్షమును కుమ్మరించి, ఉరుముల శబ్ధము మర్మములు బయలుపరచబడి, పిల్లల హృదయము తండ్రుల

వైపుకు త్రిప్పబడి, ప్రభువు యొక్క రాకడ కొరకు సిద్ధపరచెను. ఈ యొక్క రెండవ ఏలియా యొక్క గుర్తు మలాకీ **4:3,6** ప్రకటన **10:1-7** లో ఉన్నవి అని క్రీస్తు బ్రెన్‌హాము చెప్పియున్నారు. ఈ యొక్క ఇరువురి సేవల వలన ఉరుముల మర్మములను ప్రత్యక్షపరచి దాని ద్వారా పిల్లల హృదయములను తండ్రుల వైపుగా త్రిప్పునది. క్రీస్తు బ్రెన్‌హాం సేవలో జరుగలేదు. అని ప్రభువు యొక్క నామములో చెప్పుచున్నను.

**(ఏడు సంఘ కాలములు - తమిళ్ 403)** "మలాకీ 4 వ అధ్యాయములోను, ప్రకటన **10:6** లో చెప్పబడిన ఈ యొక్క దూత రెండు పెద్ద కార్యములను (చేయును) సాధించును, మొదటదిగా మలాకీలో చెప్పిన విధముగా పిల్లల హృదయమును తండ్రుల వైపుకు త్రిప్పును. రెండవదిగా ప్రకటన **10** వ అధ్యాయములో చెప్పబడియుండిన ఏడు ఉరుముల శబ్ధముల మర్మములను (అనగా ఏడు ముద్రల మర్మములను) ఆయన బయలుపరచెను. దేవుని ద్వారా అనుగ్రహించబడిన ఈ సత్యము పిల్లల హృదయమును పెంతెకోస్తు తండ్రుల వైపుగా త్రిప్పును.

"సోదరుడు వేలూరు నందలి సహోదరుడు. థామస్ గారే నిజమైన ఏలియా అనియు, పెండ్లి కుమార్తె యొక్క నాయకుడనియు, పెండ్లి కుమార్తెను సిద్ధపరచి మరణించకుండా తనతో కూడా ఎత్తబడుటలో వెళ్ళబోయే, వారి యొక్క నాయకుడు అయిన ఏలియా అని క్రీస్తు బ్రెన్‌హాము చెప్పియున్నాడు. R.J.C. 11 (యేసు క్రీస్తు యొక్క ప్రత్యక్షత భాగము **-11** పేరా - **181)** "మోషే మరణించి పునరుత్థానము చెందు పరిశుద్ధులకు సాదృశ్యముగాను, ఏలియా రూపాంతరము చెందు జనులకు సాదృశ్యముగాను ఉన్నాడు. మోషేయే మొదటివాడు. ఏలియా రెండవ వాడు. చివరి కాలమునకు దూతగా ఉండులాగున ఏలియా జీవముతో ఉంచబడెను. అతనితోను అతని యొక్క మందతోను మృతి చెందకుండా ఎత్తబడుటలో వచ్చును."

ఇతనిని రెండవ ఏలియా అనియు నిజమైన ఏలియా అనియు ఎలీషా అనియు క్రీస్తు యొక్క రెండవ రాకడ కొరకు నిజమైన ముందు దూత అనియు అనేకమైన

సందేశములలో క్రీస్తు బ్రెన్‌హాము చెప్పియున్నారు.

గత 20 సం॥లకు పైగా ఏలియా యొక్క ఆత్మ తమిళనాడులో క్రియ చేయుచున్నది. ఉరుముల శబ్ధము మర్మములను కొంచెము కొంచెముగా బయలుపరచి, ఈ ప్రత్యక్షత ద్వారా దేవుని యొక్క సంపూర్ణతను కొంచెము కొంచెముగా వధువులో కుమ్మరించబడి, పిల్లల యొక్క హృదయములను తండ్రుల వైపుకు త్రిప్పబడి వారందరినీ సంపూర్ణ క్రీస్తులుగా చేసి, (ముదిరిన గోధుమ గింజలుగా చేసి) వారిని ఇంకొక ఎఫెసు సంఘములో తీసుకుని వచ్చి, వారు ఎత్తబడుటలో వెళ్ళుట కొరకు సిద్ధపరచబడియున్నారు. ఇప్పుడు ఈ యొక్క ఏలియా సీయోను పర్వత బల పరీక్ష కొరకు సిద్ధముగాయున్నాడు.

ఆ ఏలియా యొక్క దినములలో బయలు ప్రవక్తలు "తెగబడిన తోకల" వలే దూకినారు!! ఇప్పుడు కూడా బయలు ప్రవక్తల యొక్క ఆత్మలను తమలో పొందియున్న జనులు ఈ దినములలో "తెగబడిన తోకల" వలే ఈ రోజు ఈ ఏలియాకు విరోధముగా 20 సం॥లుగా దూకుచున్నారు. కర్మేలు పర్వత బలపరీక్షలో ఏలియాకు విరోధముగా ఎగిరి ఎగిరి దూకిన ఆ బయలు ప్రవక్తలు ఏలియా యొక్క చేతిలో చంపబడి నదీ తీరమున ఫ్లాటుగా పడిపోయారు. అదే విధముగా ఈ సీయోను పర్వత బలపరీక్షలో రెండవ ఏలియాయగు సోదరుడు థామస్‌గారికి విరోధముగా బయలు ఆత్మను పొందిన వారుగా దూకుచున్న ఈ బోధకులు ఏలియా యొక్క ఆత్మ ద్వారా జరుగనైయున్న సంహారము వలన ఫ్లాటుగా పడిపోవుదురు.

ఈ బయలు ప్రవక్తల ఆత్మలు పొంది, ఏలియా యొక్క సేవకు విరోధముగా దూకుచున్న తెగబడిన తోకలు ఎవరు?

తమ యొక్క తప్పులను తమ యొక్క అక్రమములను మరుగు పరచుట కొరకు దేవుని నామమును ఆయన యొక్క గొప్ప ప్రవక్తయగు బ్రెన్‌హాము నామమును తీసుకొని తమ్ములను (సంస్థలుగా) సంస్థాగత సంఘములుగా మార్చుకొని, దేవుని యొక్క పలుకబడిన వాక్యమును ప్రచురించి పంచుచున్న ఈ నాటి శాస్త్రులయిన "Voice of God Pubications" అనియు William Branham Good

news Society అనియు Bible way Believers అనియు END TIME BELIEVERS. అనియు ఇంకను అనేకమయిన పేర్లతో తమ్ముమను పిలుచుకొనుచుండు వారయిన ఈ నాటి పండితులు శాస్త్రులు వీరే.

వీరు "దేవుని పలుకబడిన వాక్యము" ప్రచురించుచున్న పరిశుద్ధాత్మ యొక్క సందేశము వీరే విశ్వసించకుండా ఉండుట వలన వీరు ముందుగానే మృగము యొక్క ముద్రను పొందినవారై నాశనము వైపుగా వెళ్ళుచున్నారు. దేవుడు కూడా వీరిని తృణీకరించాడను నిజమును వాక్యము యొక్క ఆధారముతో పరిశుద్ధాత్మ ఇచ్చెను అను సందేశమును తరువాత వచ్చు పత్రికలలో తెలిపెదము.

తమిళనాడులో ఒక సామెత చెప్పెదరు. ఏమనగా చదివేదేమో రామాయణము. అయితే వారు రాముని గుడిని కూల్చుదురు. అని.

అదే విధముగా బయలు ప్రవక్తల ఆత్మను హృదయములో పొంది, వెలుపల విశ్వాసుల వలే నటించుచున్న ఈ తెగబడిన తోకలు ప్రచురించుచున్న "దేవుని పలుకబడిన వాక్యము" అగు సందేశమును వీరు నీచముగా మాట్లాడి (హేళనగా మాట్లాడి). ఆ సందేశములో దాగియున్న ఉరుముల శబ్ధముల మర్మములనే ఎదిరించుచున్నారు.

దీని వలన వీరు భూమి మీదను పరలోకమందును క్షమించరాని పాపమగు పరిశుద్ధాత్మకు విరోధమయిన పాపమును చేయుచున్నారు. దీని వలన దేవుడు వీరిని తృణీకరించి నాశనమునకు అప్పగించియున్నాడు.

దేవుని యొక్క సేవకుడు ఇక్కడ కించపరచి వ్రాయాలి అని కొంత మంది అడుగవచ్చు.

ఏనుగు వచ్చుటకు ముందు

గంట శబ్ధము వినబడును!

అనే విధముగా

ఏలియా యొక్క ఆత్మ సంహారము వచ్చుచున్నది వెనుక ఏలియా యొక్క కించపరచు మాటలు వెళ్ళుచున్నవి!

ఇదియే సత్యము.

ఈ తెగబడిన తోకలు ప్రచురించుచున్న దేవుని యొక్క పలుకబడిన వాక్యమే వీరిని ఏమని నేరారోపణ చేయుచున్నది. అన్నది. తరువాత పత్రికలో చూచెదము.

**BRO.S.THOMAS,**
The Super Church
1241 - Phase II, Sathuvachari,
Vellore - 632 009